

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,25 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## వధూవరులను ఆశీర్వదించిన

# సిఎం దంపతులు, మంత్రి లోకేష్







- మంత్రి 'నిమ్మల' కుమార్తె,అల్లుడికి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, భువనేశ్వరి
- ఘన స్వాగతం పలికిన కేంద్ర మంత్రి,రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు,అధికారులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహవేడుకకు హాజరయ్యేందుకు బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు హెలికాప్టర్‌లో పాలకొల్లు విచ్చేసిన రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు, వారి సతీమణి నారా భువనేశ్వరి,రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌కు తొలుత రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సాదరంగా ఆహ్వానం పలకగా, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ,అల్లుడు పవన్ కుమార్ వధూవరులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు ఆశీర్వచనాలను అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర

- తరువాయి 2లో..

## కళాకారుల బిల్లుల బకాయిలు చెల్లింపునకు

# సహకారం

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హామీ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళి రాష్ట్రంలోని కళాకారులకు ప్రభుత్వం ఇవ్వవలసిన పాత బకాయిలు ఇప్పించడానికి సహకరిస్తానని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి తెలిపారని రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు ఎల్‌ఆర్ కృష్ణబాబు బుధవారం జంగారెడ్డిగూడెంలో మీడియాకు తెలిపారు. రాజమండ్రి ఎంపీ పురందేశ్వరిని కలిసి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఎంపిక కాబడిన బృందాలకు రావలసిన పాత బకాయిలు నగర దర్శిని, గ్రామదర్శిని, జన్మభూమిలకు రావలసిన బిల్లులు

- తరువాయి 2లో..

## జీఎస్‌టి సంస్కరణలు

# చారిత్రాత్మక నిర్ణయం

- తగ్గింపు ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను అంటించిన కేంద్ర మంత్రి వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఉండి రోడ్‌లోని అపే షోరూమ్‌ను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సందర్శించారు. ధరణి మోటార్స్‌లో ఆటో కొనుగోలు కోసం వచ్చిన పలువురు వినియోగదారులతో జివిస్టి తగ్గింపు వల్ల కలిగిన ప్రయోజనాల గురించి కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. గతంలో 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల 22 వేల రూపాయలు ఒక ఆటోపై తగ్గిందని ఇది తమకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆటో డ్రైవర్లు కేంద్రమంత్రి కి తెలిపారు.ఈ సందర్భంగా జివిస్టి వల్ల సామాన్యులకు కలిగిన ప్రయోజనాలు తెలిపే విధంగా రూపొందించిన పోస్టర్లను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ షారూమ్‌లో స్వయంగా అంటించారు.షోరూం యాజమాన్యంతో పాటు అక్కడ ఉన్న వినియోగదారులకు గులాబీ పూలను అందించి స్వదేశీ వస్తువులను

- తరువాయి 2లో..

## హత్య కేసులో ముద్దాయికి 5 ఏళ్లు జైలు శిక్ష

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా 2వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ న్యాయమూర్తి యు.ఇందిర ప్రియదర్శిని టి.నరసాపురం ముద్దాయిలు మొదటి ముద్దాయి పట్టపు వెంకటరమణ ఎస్సీ హైస్కూల్ రోడ్డు బొర్రంపాలెం టీ.నర్సాపురంకు చెందిన అతనిపై నేరం రుజువు అయిన నేపథ్యంలో 5 సంవత్సరాలు జైలు శిక్ష ,2వ ముద్దాయి పట్టపు వెంకటలక్ష్మి హై స్కూల్ రోడ్డు బొర్రంపాలెంకు చెందిన ఆమెకు 5వేల రూపాయలు జరిమానా

- తరువాయి 2లో..

## నరసాపురం ప్రాంత సమస్యల

# పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి





**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ లతో కలిసి నరసాపురం నియోజకవర్గంలోని , మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.అనంతరం పేరుపాలెం నార్త్ గ్రామంలో 2.25 కోట్ల వ్యయంతో పునఃనిర్మాణం జరుగుతున్న 200 సంవత్సరాలనాటి ప్రాచీనశివాలయాన్ని సందర్శించి, పునఃనిర్మాణ పనులను ప్రారంభించారు. పేరుపాలెం బీచ్‌ను సందర్శించారు.నర్సాపురం మండలం పి.ఎం.లంక గ్రామంలోని డిజిటల్ భవనాన్ని సందర్శించి, అక్కడ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ పొందుతున్న విద్యార్థులను కలుసుకున్నారు.పి.ఎం.లంక సముద్రతీరం వద్ద నిర్మాణంలో ఉన్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ పనులను పూర్తయ్యేలా

- తరువాయి 2లో..

# హత్య కేసులో ముద్దాయికి 5 ఏళ్లు జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి

విధించారు.- **కేసు యొక్క వివరములు** - మృతుడు తన భార్యతో కలిసి రాయల నాని (చిన్న కొడుకు) ఇంటిలో నివసిస్తూ ఉండేవాడు. సుమారు 6 సంవత్సరాల క్రితం రాయలనానికి వివాహం బొక్క గొత్తయ్య కూతురు పద్మ (జంగారెడ్డిగూడెం) తో జరిగింది. రాయల నాని భార్య పద్మ, ఎ-1 పట్టాపు రమణ (మృతుడి ఇంటికి ఎదురుగా నివసించేవాడు)తో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం నాని కి తెలిసి, ఇద్దరూ తరచూ తగువులు పడేవారు. సుమారు 4 నెలల క్రితం పద్మ తన తల్లిదండ్రుల ఇల్లు జంగారెడ్డిగూడెంలోకి వెళ్లిపోయింది.

అక్కడే ఎ-1 రమణ పద్మను కలుస్తూ, శారీరక సంబంధం కొనసాగించేవాడు. 2015 జనవరి 15వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో, మృతుడు తన ఇంటి వద్ద తన చుట్టాలతో పిండి వంటలు చేసుకొంటూ పండుగ పూట పిల్లలను ఇంటి వద్ద లేకుండా చేసింది అని తన కోడలును తిట్టుకొనుచుండగా ఉండగా, ఎ-1 పట్టాపు వెంకట రమణ ఎవరిని తిడుతున్నావుని కోడలును నేను బాగానే చుసుకుంటు న్నాను అని దానికి అన్ని కొనిపెడ్తున్నాను అని ఇంటి బయట పెద్ద పెద్ద కేకలు వేస్తూ తనతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని గట్టిగా ప్రశ్నించగా, ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీనిని మృతుడు ప్రశ్నించగా, ఎ-1 కి మద్దతుగా అతని భార్య ఎ-2 వెంకట లక్ష్మి కూడా వచ్చి, ఇద్దరూ మృతుడిని అసభ్యంగా తిట్టి, ఒకేసారి దాడి చేశారు. మృతుడిని లాగి, చేతులతో తోసి, కాళ్లతో తన్ని, ఎ-1 మృతుడి ఛాతీ మీద కూర్చొని తోసివేశాడు. ఫలితంగా మృతుడికి కుడి పక్క మెడ, కుడి భుజం, కుడి ప్రక్క రిబ్స్ ,కుడి మోచేతి వద్ద గాయాలు తగిలాయి. మృతుడు తీవ్రంగా మానసికంగా బాధపడి, తన ఇంట్లోనే రోజంతా బాధపడుతూ గడిపాడు. 16వ తేదీ ఉదయం, మృతుడు తీవ్ర మనస్తాపంతో ఇంటి బయటకు వచ్చి, చలి మంట వేసుకొని వేడెక్కుతూ ఉండగా, ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. అప్పుడే పిర్యాదు మరికొంతమంది మృతుడిని జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుండి అదే రోజున కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ 20వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో మృతుడు గాయాల వలన మృతి చెందాడు. మృతుని భార్య రాయల సత్తెమ్మ, వయస్సు 60 సంవత్సరాలు, ఎస్సీ (మాదిగ), హై స్కూల్ రోడ్, బొర్రంపాలెం గ్రామం, టి.నరసాపురం మండలం, ఈ సంఘటన గురించి ఇన్చార్జ్ పోలీస్ స్టేషన్, జంగారెడ్డిగూడెంకు, అలాగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కాకినాడలో మరణం తర్వాత మరణ వార్త అందుకున్న టి.నరసాపురం ఎస్ఐ జి జే విష్ణువర్ధన్ కేసును నమోదు చేశారు. అప్పటి చింతలపూడి ఇన్చార్జి జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ యాదవ్ కేసులో దర్యాప్తును పూర్తి చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ కేసులో జి.దాసు చార్జ్ షీటును కోర్టులో ఫైల్ చేశారు ఈ కేసులో వాదోప వాదాలను అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ చింతమనేని రమేష్ వాదనలు వినిపించిన నేపథ్యంలో ముద్దాయిలకు శిక్ష విధించారు.ఈ కేసులో సాక్షులను జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు ,కోర్ట్ మోనటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,టి నరసాపురం ఎస్ఐ టి.జయ బాబు ,హెడ్ కానిస్టేబుల్ 1835 ఎం.జయ రాజు,కోర్టు మార్నింగ్ సెల్ మహిళా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సిసిలీ , హెడ్ కానిస్టేబుల్ 394 ఎం నాగేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్ 1838 శ్రీనివాస్ సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టి న్యాయమూర్తులు వారి వద్ద ప్రవేశపెట్టి సాక్ష్యం ఇప్పించారు.ఈ నేపథ్యంలో 1వ ముద్దాయికి 5 సంవత్సరాలు, 2వ ముద్దాయికి 5వేల రూపాయలు జరిమానా శిక్ష ను విధించిన దానిపై జిల్లా ఎస్పీ కోర్ట్ మోనటరింగ్ సెల్ అధికారులను అభినందించినారు.

## కళాకారుల బిల్లుల బకాయిలు చెల్లింపునకు సహకారం

మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.7 కోట్లు ఉందని, నేటికి ఆరు సంవత్సరాలు దాటినా,అబిల్లులు రాలేదని వారికి వివరించామని తెలిపారు. ఆరుగురు టీం లీడర్స్ కూడా మరణించడం జరిగిందని, మిగతా కళాకారులు కూడా అప్పుల బాధలతో కూరుకుపోయి, పదరాని కష్టాలు పడుతున్నారని, పండుగలో పస్తులు ఉంటున్నారని తమ బాధలను వివరించినట్లు తెలిపారు.ఈసందర్భంగా ఎంపీ పురందరేశ్వరిని కళాకారుల రాష్ట్ర సంఘం తరపున సన్మానిం చామని కృష్ణ బాబు తెలిపారు.

## జీఎస్‌టి సంస్కరణలు చారిత్రాత్మక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

మాత్రమే కొనుగోలు చేసి వినియోగించాలని ఆయన కోరారు. స్వదేశీ వస్తువుల్ని కొనాలని దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కోరారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని, దేశంలోని మధ్యతరగతి, సామాన్య ప్రజలకు జీఎస్టీ తగ్గించడం వల్ల ఎంతో ప్రయో జనం చేకూరుతుందన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ని కొత్తగా 5 శాతం - 18 శాతం స్లాబులుగా నిర్ణయించడం వల్ల అందరికీ లబ్ధి కలుగుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సామాన్యుల స్థితిగతులను మార్చే విధంగా వివిధ వస్తువుల పైన జీఎస్టీ తగ్గిస్తూ చారిత్రాత్మక తీసుకున్నారని ఆయన కొనియాడారు.ప్రధాని నిర్ణయం వల్ల దేశం ప్రజలందరికీ దీపావళి పండగ ముందే వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేరిచర్ల సుభాష్ రాజు, వబిలిశెట్టి ప్రసాద్, అడబాల శివ, షేక్ మొహిద్దిన్, రాజశేఖర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వసతులతో సౌకర్యవంతంగా చర్యలు

**అమలాపురం, మేజర్ న్యూస్ :** స్థానికంగా పేరూరు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రకాల వసతులతో సౌకర్యవంతంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు. బుధవారం ఈ మేరకు పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఈ ఎస్.ఎస్. కంపెనీ ఆర్కిటెక్స్ కార్తీక్ సాయి కాంట్రాక్టర్ యాదగిరి పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ రాజకుమార్‌లతో భవన నిర్మాణ అంశాలపై క్షుణ్ణంగా చర్చించి మ్యాపులను భవన నిర్మాణ ప్లాను డ్రాయింగ్ విధానం మ్యాపులు, సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను (డిపిఆర్) పరిశీలించి ఆమోదం జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాన్ చాలా చక్కగా అన్ని వసతులతో రూపొందించారని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

## జాతీయ ఫోటోగ్రఫీ ఆర్ట్ షోకేస్‌కు ఆహ్వానం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం 'జస్టిస్ ఫర్ ఆల్ త్రో ద లెన్స్ ఆఫ్ లీగల్ ఎయిడెడ్' అనే ఏకీకృత అంశం తో జాతీయ ఫోటోగ్రఫీ ఆర్ట్ షోకేస్ ప్రారంభించామని రంపచో డవరం, అడ్డతీగల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మండల న్యాయ సేవ అది కార సంస్థ చైర్మన్ ఎం.మురళి గంగాధర్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన దలచిన వారు అక్టోబర్ ఒకటో తేదీ లోపు వారి దరఖాస్తులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం, జిల్లా కోర్టు రాజమహేంద్రవరం అనే చిరునామాకు అందజేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందిన ప్రజల ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్‌లు, షార్ట్ వీడియోలను స్క్రీనింగ్ చేసి, రాష్ట్ర న్యాయ సేవ అధికారుల సంస్థకు పంపుతామన్నారు. ఎంపికైన ఉత్తమ కృతులను జాతీయ స్థాయికి పంపి ప్రదర్శనలో భాగంగా చేస్తారన్నారు.

# జి.రాగంపేటలో శ్రీ ఏగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

### - వేలాది సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, జి.రాగంపేటలో వేంచేసియున్న శ్రీ ఏగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు జనసేన పార్టీ నాయకులు అడ్డూరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 21 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. జాతరలో భాగంగా తొలిరోజు గరగలు, సాయంత్రం కోల సంబరం, తరువాత నుండి కోలాటం, భజన కీర్తనలు పారాయణం, ఛండీహోమం, చిన జాతర, ఆఖరి రోజున పెద్ద జాతర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం 21వతేదీన అమ్మవార్కి నైవేద్యాలు సమర్పించి ఊయల ఊగడం, పొన్నువేయడం జరిగింది. అదేరోజు గుడి తలుపులు మూసి 3రోజుల అనంతరం తిరిగి తెరిచి, సంప్రోక్షణ కార్యక్రమం చేసి, అమ్మవారి దర్శనభాగ్యం భక్తులకు కల్పించడంతో జాతర కార్యక్రమాలు ముగిసాయి. ఈ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జనసేన పార్టీ అధ్యక్షులు అడపా వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు దూసర్లపూడి ఏసుబాబు, సాంబత్తుల వెంకన్న, జనసైనికులు, వీరమహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సహకరించడం జరిగింది. దీనిలో భాగంగా జనసేన పార్టీ నాయకులు అడ్డూరి భాస్కరరావు, ఉమాపూజిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గుడి అర్చకులకు, సిబ్బందికి వస్త్రదానం చేశారు.

## 29న సిఐటియు మహాసభ

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** సిఐటియు పెనుమంట్ర మండలం 4వ మండలం మహాసభ ఈ నెల 29 వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు. బ్రాహ్మణచెరువు సాయినాథ్ కళ్యాణ మండప జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ కార్యదర్శి కేతా గోపాలన్ బుధవారం ఇక్కడ తెలిపారు. ఈ మహాసభకు పెనుమంట్ర మండలం లోని సిఐటియు అనుబంధ సంఘాలు అయిన అంగన్వాడి,ఆశ,డ్వాక్రా సీఏలు, గ్యాస్ పంపిణీ,కొబ్బరి దింపు,వ్యవసాయ ఫారం కార్మికులు, విద్యుత్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొంటారని ఆయన అన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం జరిగే ఈ మహా సభకుమార్టేరు,ఆలమూరు,మాముడూరు,పెనుమంట్ర, పొల మూరు ప్రాంతాలకు చెందిన వర్కర్స్ అందరూ తప్పకుండా సమయానికి హాజరు కావలసిందిగా ఆయన కోరారు. అంగన వాడి వర్కర్స్ మూడు సెక్టార్ నుండి ముగ్గురు టీచర్లు ఇద్దరు ఆయాలు, ఆశ వర్కర్స్ మూడు పీహెచ్ నుండి అందరూ హాజరవ్వాలని అయన పిలుపు ఇచ్చారు.

## లక్ష్మీదేవిగా విశ్వ దుర్గేశ్వరి మాత

### - రూ.50 లక్షల కొత్త కాగితాలతో ఆలయానికి అలంకరణ





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలో 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం విశ్వదుకేశ్వరి మాత లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ నేతృత్వంలో 50 లక్షల రూపాయలుతో దేవాలయాన్ని అమ్మవారి ఆలయాన్ని గర్భాలయాన్ని అలంకరిం చారు. ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభివృద్ధి చెందుతున్న ఆ ప్రాంతానికి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అందుకు తగినట్లుగా ఉత్సవాలు చేస్తున్నారని శుక్రవారం పూజలు విశేషంగా నిర్వహిస్తారని శ్రీధర్ తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన సిఎం దంపతులు, మంత్రి లోకేష్

మొదటిపేజీ తరువాయి

విద్యుత్‌శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటిరవికుమార్,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఏపీ ఐఐసి చైర్మన్ మంతెనరామరాజు,ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధా కృష్ణ,డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు,రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి బోర్డ్‌చైర్మన్ వలవల బాబ్జి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మహిళసహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, మైనార్టీ ఎఫైర్స్ అడ్వైజర్ ఎంఏ షరీఫ్, నరసాపురం, భీమవరం ఆర్డీవోలు దాసి రాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ( చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు చోరగుడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్యమ ంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. పాలకొల్లు హెలిపాడ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు, వారికు మారుడు మంత్రి లోకేష్ హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 2.25 గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

## నరసాపురం ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి

కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక నియోజకవర్గములోని మరికొన్ని సమస్యలను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వాటి అమలుకు తనవంతు కృషి చేస్తా నని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి పర్యటన బుధ వారం రెండు మండలాల్లో చురుగ్గా కొనసాగింది. వివిధ పార్టీ లకుచెందిన నాయకులుకార్యకర్తలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నాయక కులస్తుల సర్టిఫికెట్లు కోసం వంట వార్పుతో దీక్షలు





**కామవరపుకోట / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** నాయక కులస్తులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కామవరపుకోట తహసిల్దార్ కార్యాలయం ఎదుట వంటా వార్పుతో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి.కొమరం భీమ్ నాయక్ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ అనూష భాగ్యరాజు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పిటిసి ఘంటా సుదీర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపూడి సూర్యనారాయణ, నెక్కలపూడి గంగాధరరావు,టీవీఎస్ రాజు, బొబ్బిలి వాసు, కాంతారావు, రాజేష్, లక్ష్మీనారాయణ, కొమరం భీమ్ కులస్తుల సంఘం ప్రెసిడెంట్ రాంబాబు,జనరల్ సెక్రెటరీ గోధుమ మధుబాబు,మినింగ్ నరసింహా రావు,ఎం దుర్గారావు, తదితరులు శిబిరాన్ని సందర్శించారు, 500 మంది కులస్తులు పాల్గొన్నారు.

## సింగ గూడెంలో స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



**లింగపాలెం మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం సింగగుడెం గ్రామపంచాయతీ పరిధిలో స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతు రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య స్క్రీనింగ్,అవగాహన శిబిరం ఏర్పాటు చేయడం వలన గ్రామపంచాయతీలో ఉన్న మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే కుటుంబాల్లో మహిళలు బాగుండాలని మహిళల ఆరోగ్యం కోసం మన ప్రధాని నరేంద్ర మోడీ ఆరోగ్యవంతమైన మహిళా సాధికార కుటుంబం అనే దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.మొత్తం 207 మంది మహిళలకు స్క్రీనింగ్ ,కౌన్సిలింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ రాజు,డా. రాజశేఖర్, డా.నై మేష, ఆరోగ్య విస్తరణాధికారి కే అర్జున్ రావు, కే పద్మజాకుమారి, ఎంఎల హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో కుంకుళ్ళమ్మ అమ్మవారు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా 3వ రోజైన బుధవారం నాడు గ్రామ శివారులో కొలువైన కుంకుళ్ళమ్మ అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. శ్రీ అన్నపూర్ణాదేవి అన్నమును ప్రసాదించే మాతృమూర్తి, అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వ జీవనాధారం, అన్నం లేనిదే జీవులకు మను కూడా లేదు, శ్రీ అన్నపూర్ణాదేవి ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో ఉన్న అమృత తాన్నము, వజ్రములు పొదిగిన గరిటతో సాక్షాత్తుగా ఈశ్వరునికే భిక్షను అందించే అంశము అద్భుతము అని భక్తులకు ఆలయ పూజారి భైరవ స్వామి వివరించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళా భక్తులు దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జంగారెడ్డిగూడెంలో కుక్కలు బాబోయ్ - కుక్కలు



**జంగారెడ్డి గూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డి గూడెం పురపాలక సంఘం పరిధిలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్లపై నడుస్తున్న వారిని, బైక్‌పై ప్రయాణించే వారిని సైతం కుక్కలు వెంబడిస్తున్నాయి. దసరా సెలవులు వచ్చిన నేపథ్యంలో వీధులలో, ఇంటి ఆవరణ బయట ఆడుకునే చిన్నపిల్లలపై ఏ నిమిషంలో కుక్కలు దాడులు చేస్తాయో అని తల్లిదండ్రులు,స్థానికులుభయభ్రాంతులకు గురవుతున్నారు. సెలవులు కావడంతో చిన్న పిల్లలు బయటకు వచ్చి ఆటలాడు కొనే పరిస్థితి లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో జీలుగుమిల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో సుమారు ఏడుగురు వరకు తీవ్రంగా గాయపడటం కూడా జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వీధి కుక్కల దాడిలో గాయపడిన వారు తరచూ రావటం జరుగుతోంది. ఏదైనా ప్రమాదం సంభవించిన తర్వాత చేసే హడావుడి కంటే ముందుగానే జంగారెడ్డి గూడెం మున్సిపల్ అధికారులు వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని జంగారెడ్డిగూడెం ప్రజలు కోరుకుంటు న్నారు. ఈ వీధి కుక్కల బెడద ఎప్పటికి తొలుగుతుందో ? మునిసిపల్ అధికారులకే తెలియాలి.

# మంత్రి నిమ్మల కుమార్తె వివాహానికి ఆటంకం రాకుండా బూరెల నైవేద్యం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహానికి వర్షం ఆటంకం కాకూడదని ఒక అభిమాని సూర్య భగవానునికి బూరెలు నైవేద్యంగా సమర్పించారు,కాజా గ్రామానికి చెందిన శ్రీరామ్ హొటల్ యజమాని మేళం రాము ఆయన మిత్రులు కలిసి వందల బూరెలను సూర్య భగవానునికి వరుణ దేవునికి నైవేద్యంగా ముత్తైదువుల చేత దేవునికి బూరెలను సమర్పించారు,ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు దృష్టిలో పెట్టుకుని అనాదిగా వస్తున్న ఆచారం బూరెలను దేవునికి నైవేద్యంగా సమర్పిస్తే వర్షం రాదని నమ్మకంతో ఈ కార్యక్రమం చేపట్టామని , అందరికీ మేలు చేసే మంత్రి కుమార్తె వివాహానికి వర్షం ఆటంకం రాకూడదని ఈ కార్యక్రమం తలపెట్టామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏనుగు వాని లంక వ్యవ సాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వరరావు,ముచ్చర్ల ధర్మరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు వినుకొండ వెంకట బ్రహ్మాజీ, ముచ్చర్ల చిన్న తదితరులు పాల్గొన్నారు, పెళ్లికి వచ్చిన అందరికీ బూరెలను పంచిపెట్టారు,

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగ మురళి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న నాగ మురళి అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారో గ్యంతో బాధపడుతున్నప్పటికీ విధులు నిర్వహిస్తున్నారు.ఆయన మృతి చెందడంతో ఆ కుటుంబానికి జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం,రవాణా శాఖలో ఆయనతో పనిచేస్తున్న సిబ్బంది ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి టిడిపి నేతల ఆర్థిక సహాయం



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** స్థానిక రాజీవ్ నగర్‌లో గత కొంతకాలం నుంచి పక్షవాతంతో బాధ పడుతున్న మద్రిపూడి సూర్య ప్రకాష్‌కు పట్టణ తెలుగుదేశం పార్టీ వార్డు నాయకుల ఆధ్వర్యంలో వైద్యం నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంబూరి రామచంద్ర రాజు, బూరుగుపల్లి సూరి బాబు, ఈర్ని సూరిబాబు, ఏడుకొండలు, రావిపాటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు, ఎమ్మెల్యే రోషన్ కుమార్ ద్వారా సూర్యప్రకాష్ కుటుంబ సభ్యులకు పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## స్టెబిలైజర్ తయారీ కంపెనీని సందర్శించిన సెయింట్ థెరిసా విద్యార్థినిలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్ విభాగం ఫిజిక్స్ ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం విజయరాయి లో వి గార్డ్ స్టెబిలైజర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ సందర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్టెబిలైజర్ అసెంబ్లీకి సంబంధించిన విభిన్న దశలు సర్క్యూట్ డిజైన్ క్వాలిటీ టెస్టింగ్ వంటి అంశాలను గమనించారు.పరిశ్రమలోని అధికారులు విద్యార్థులకు స్టెబిలైజర్ తయారీ ప్రక్రియలోని ఖచ్చితత్వం భద్రత, నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్శన విద్యార్థులకు పరిశ్రమల పరిజ్ఞానం అందించడంతో పాటు తరగతి గది అభ్యాసానికి ప్రయోగాలకు మధ్య అనుసంధానంగా నిలిచింది.

## టిడిపి నాయకురాలికి జనసేన నేత సహాయం



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మద్రిపూడి నాగేశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడు తున్న సంగతి తెలిసి చింతలపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చీదరాల. మధుబాబు మానవతా దృక్పథంతో నెలవారి ముందుల ఖర్చుల కోసం వితరణ చూపారు. జనసేన నాయకులు ఏ.జి.ఎస్ బాబు,ఆకుల మధు వారిచే 2వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.తీసుకున్న నాగేశ్వరమ్మ మధుబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణా వైపు వెళ్ళే మహిళలకు కూడా అమలు చేయాలి

**– ఉచిత బస్సు పథకం పై అసెంబ్లీలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ వినతి**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** స్త్రీ శక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తున్నదని, ఈ సౌకర్యాన్ని రాష్ట్ర సరిహద్దులో ఉన్న ప్రాంతాల వారికి కూడా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అసెంబ్లీలో కోరారు. బుధవారం జరిగిన శాసన సభా సమావేశంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్‌గా అమలవుతోందన్నారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో ఈ పథకం అమలు కావడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన మహిళలు ఉచిత బస్సు సౌకర్యంను వినియోగించుకొనలేక పోతున్నారని తెలిపారు. ఆంధ్రాలో స్టార్టింగ్ పాయింట్‌గా ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులు తెలంగాణ ప్రాంతానికి ఎండింగ్ పాయింట్‌గా వెళ్ళు బస్సులలో ఈ సౌకర్యాన్ని మహిళలు పొందలేకపోతున్నారు.

తెలంగాణా నుండి ఆంధ్రాకు వచ్చే బస్సులలో మహిళలు స్త్రీ శక్తి సౌకర్యం పొందుతున్న విషయాన్ని వివరించారు. చింతలపూడి నియోజకవర్గం తెలంగాణా సరిహద్దులో ఉందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు 6 కోట్ల మంది మహిళలు ఈ సౌకర్యాన్ని పొంది సరాసరిన రూ.1500 నుండి రూ.2వేల వరకు సొమ్మును ఆధా చేసుకున్నారని వివరించారు. ఇప్పటికైనా ఈ స్త్రీ శక్తి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఈ సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రైతుల సంక్షేమం కోసం అవిరళ కృషి

**– మధ్యాహ్నపువారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ అడపా నాగరాజు**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని మధ్యాహ్నపు వారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ అడపా నాగరాజు తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహా జన సభ చైర్ పర్సన్ నాగరాజు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ 1951 స్థాపించబడి దిన దినాభివృద్ధి చెందుతూ 75 వసంతాలు పూర్తి చేసుకుని ప్రగతి పథం లో పయనిస్తోందని అన్నారు.

సొసైటీ 2218 మంది సభ్యులతో 2.97 కోట్లు షేరు ధనం కలిగి వుందని ఆయన తెలిపారు. సంఘ పరిధిలో నూతనంగా పెట్రోల్ బంకు,మినీ కళ్యాణ మండపం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు నాగరాజు వివరించారు. జీరో వడ్డీ సంఘ సభ్యుల ఎకౌంట్ లలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. సంఘ బడ్జెట్ ను సిఇఓ భుజంగ రావు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ దాసరి నాగ దుర్గా రావు, ఎంపిటిసి ఆళ్ళ బాలాజీ పలువురు రైతులు పాల్గొన్నారు.

# సొసైటీని అభివృద్ధి చేస్తాం : మోరంపూడి మల్లికార్జునరావు



లింగపాలెం మేజర్ న్యూస్:లింగపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజనసభ సమావేశం బుధవారం సొసైటీ అధ్యక్షులు మోరం పూడిమల్లికార్జున రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ పరిధిలో సింగగుడెం, లింగపాలెం, కొత్తపల్లి, యడవల్లి ,తోచలక రాయుడుపాలెం గ్రామాలు ఉన్నాయి. సొసైటీ పరిధిలో 1700 మంది సభ్యులుగా ఉన్నారు. సొసైటీ పరిధిలో రైతులకు ఇబ్బంది పడకుండా వారికి పంట రుణాలు, పెట్టుబడి సాయం అందిస్తున్నాం. సకాలంలో రైతులకు రుణాలు అందిస్తున్నాం. బ్యాంకు ద్వారా వై ధాన్యం కొనుగోలు చేస్తున్నాం రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా సద్విని చేసుకొని అభివృద్ధి చెందేలా సహకారం అందిస్తున్నాం. రైతులు సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కాసగాని వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు, సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరి వెంకటేశ్వరరావు, ఐ టీడీపీ అధ్యక్షులు తాతిన రాధాకృష్ణ, సింగగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతు రాంబాబు ,లింగపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతిన రమేష్,తూచిలక రాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్ల గుళ్ళ సత్యనారాయణ (చౌదరి), సింగగుడెం మాజీ సర్పంచ్ పంతం ప్రసాదరావు, సికాకొల్లు సమర,గ్రామ పెద్దలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్దంగా కె.జగ్గవరం సొసైటీ అభివృద్ధి

**– సొసైటీ చైర్ పర్సన్ బొంతు సత్యనారాయణ వెల్లడి**



**టి.నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రణాళికా బద్ధంగా సొసైటీ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని కె. జగ్గవరం సొసైటీ చైర్ పర్సన్ బొంతు సత్యనారాయణ అన్నారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహాజన సభ బొంతు సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. కె జగ్గవరం గ్రామంలో సొసైటీ 250 గోడౌన్ రిపేరు, అల్లం చర్ల రాజు పాలెం పంచాయతీలో నూతనంగా గోడౌన్ వాటర్ ప్లాంట్, గుడ్లపల్లి గ్రామంలో గల గోడౌన్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజు పోతేపల్లి అడ్డ రోడ్డు వద్ద గల సొసైటీ పెట్రోల్ బంకు వద్ద వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆయిల్ ఫాం రైతులకు సొసైటీ ద్వారా ఎకరానికి లక్ష చొప్పున ఒక్కొక్క రైతుకు గరిష్టంగా 10 లక్షల రూపాయల వరకు రుణాలు అందించడానికి కృషి చేస్తానని, రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని సత్యనారాయణ కోరారు. సంఘ బడ్జెట్‌ను సిఇఓ తనగాల వీరవెంకయ్య సత్యనారాయణ ప్రవేశ పెట్టారు. ఈకార్యక్రమంలో కామవరపుకోట డిసిసిబిమేనేజర్ నాగేంద్ర బాబు, పర్సన్ పోలిమెర వెంకటేశ్వరరావు, అగ్నిపర్తి భిక్షమయ్య, వెలిది గంగాధర రావు, బొంతు అంజిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ.2కోట్ల 18లక్షలు ఆదాయం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న హుండీ లెక్కింపు బుధవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎన్వీ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 31 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపులో శ్రీ వారికి నగదు రూపేణ రూ 2కోటి 18లక్షల54వేల 539లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 120 గ్రాముల బంగారం,4-079 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. పాత నోట్లు 500(16),2000(2) అలాగే 13 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో స్వచ్ఛ ఉత్సవం: కమీషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్వచ్ఛ భారత్ కమిషనర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అధికారుల ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో స్వచ్ఛ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య తెలిపారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు 15 రోజులపాటు స్వచ్ఛ ఉత్సవాలు నిర్వహించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల మధ్యలో స్థానిక మిషన్ హై స్కూల్ రోడ్లో స్వచ్ఛ ఉత్సవం నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు. సచివాలయ,మెప్మా,స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు ఈకార్యక్రమంలో పాల్గొనాలని కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉండగా అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తు న్నట్లు, ఉద్యోగులందరూ కుటుంబీకులతో సహాఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని కమిషనర్ అంజయ్య కోరారు.

## లక్ష్మణేశ్వరంలో సొసైటీ మహాజన సభ



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ బుధవారం నిర్వహించారు. సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్ చాగంటి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ ఏడాది రైతులకు ఎకరానికి రూ 10 లక్షలు రుణముగా ఇవ్వాలని, డిపాజిట్లను ఎక్కువగా సేకరించటం తో పాటు 1/ వడ్డీ ఇవ్వాలని మహా జనసభ తీర్మానించింది. నూతన పాలకవర్గం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని చైర్మన్ పార్థసారధి అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్స్ దొంగ రామలక్ష్మి, గుండు బోయిన సూర్యనారాయణ, సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ రాజు, దాసరి శ్రీనివాస్, పులపర్తి సత్యనారాయణ లతోపాటు రైతులు పర్స మురళీకృష్ణ, మేడిచర్ల కృష్ణారావు, ముత్యాల హరినాథ్, బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉండి రూరల్ బ్యాంకు ప్రతిష్ఠ పెంచేందుకు కృషి




**– బ్యాంక్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు వెల్లడి**

**ఉండి,మేజర్ న్యూస్ :** వందేళ్ల చరిత్ర కలిగిన ఉండి రూరల్ బ్యాంకు ప్రతిష్ఠను పునరుద్ధరించే దిశగా కీలక అడుగులు వేశామని, బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే రూ.15 కోట్ల మొండి బకాయిల్లోంచి రూ.12 కోట్లను రికవరీ చేశామని బ్యాంక్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు తెలిపారు. బుధవారం ఉండి రూరల్ బ్యాంక్ లో నిర్వహించిన సర్వజన మహాసభ అనంతరం ఆయన మాట్లాడుతూ. ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యేకనుమూరిరఘురామకృష్ణంరాజు మార్గనిర్దేశంతో బ్యాంకును తిరిగి లాభాల బాట పట్టిస్తున్నామని అన్నారు. 2వేల సంవత్సరం నుంచి 2025 వరకు గత 25 ఏళ్లుగా బ్యాంకుకు రూ.15 కోట్ల మొండి బకాయిలు పేరుకుపోయాయని ఈ కాలంలో బకాయిదారులకు బ్యాంకు సిబ్బంది,అధికారులు గానీ,పాలకవర్గాలు గానీ ఒక్క నోటీసు కూడా జారీ చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. డిపాజిట్ దారులకు భరోసా కల్పించి,బ్యాంకు పూర్వ వైభవాన్నితీసుకువచ్చేలక్ష్యంతో రఘురామకృష్ణం రాజు తనకు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని సూర్యనారాయణ రాజు తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, మొండి బకాయిల వసూళ్లపై దృష్టిసారించామని తెలిపారు.మొత్తం500మంది బకాయి దారులలో 450 మంది నుంచి కేవలం స్వల్ప వ్యవధిలోనే రూ.12 కోట్లు వసూలు చేయడం జరిగిందని త్వరలోనే మిగిలిన మూడు కోట్ల రూపాయల బకాయిలను వసూలు చేసి బ్యాంకులో ఓవర్ డ్యూ లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. బ్యాంకు లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన గత బ్యాంకు సెక్రటరీ గంగమోలు ప్రసాద్, సిబ్బంది దుర్గారావు,బడే కృష్ణ, బెనర్జీలపై 51 ఎంక్వయిరీ వేసి నిజనిర్ధారణ కావడంతో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఆస్తులను జప్తు చేసాము అన్నారు.ఈ మహాసభలో ఏఎంసీ చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు,వైస్ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, డిసి వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, మాజీ బ్యాంకు చైర్మన్ పేరిచర్ల సూర్యనారాయణరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, రణస్తులు మహంకాళి, కుచ్చు శివకృష్ణ, కందుల శ్రీనివాస్ రాధా బలరాం,మాజీ జెడ్పిటిసి కాగిత మహంకాళి,కాగిత బుజ్జి, కల్లేపల్లి సతీష్ రాజు,చెన్నం శెట్టి బాబి, సనపల శ్రీనివాసరావు, మెట్ట సత్యనారాయణ, కిన్నెర వెంకన్న, బ్యాంకు ఖాతాదారులు, టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన కౌలు రైతులకు కార్డులు జారీ చెయ్యాలి



**కైకలూరు, మేజర్ న్యూస్ :** కౌలు రైతు కార్డులు వి.ఆర్.ఓ లాగిన్, తాసిల్దార్ లాగిన్ ఆన్లైన్లో సైట్ పనిచేయటంలేదని రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా రెన్యువల్ చేయ వలసినవి చాలా ఉన్నవి అని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఏసుబాబు అన్నారు. అసెంబ్లీలో మాత్రం వ్యవసాయ శాఖ మీద జరిగిన చర్చల్లో,రెండో విడతలో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన కవులు దారులకు ఒకేసారి 10వేల రూపాయలు వేయటం జరుగుతుందని, దానికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు. కానీ అలా అర్హత పొందాలంటే ఆన్లైన్ ఓపెన్ చేస్తేనే గాని మిగిలిన కవులు రైతులందరూ సిసిఆర్సి కార్డ్స్ తీసుకునే అవకాశం ఉందన్నారు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఈ క్రాప్ కూడా లాస్ట్ డేట్ ఈనెలాఖరు వరకే అంటున్నారు. ఎక్కువమంది రైతులకు కౌలు కార్డులు ఇవ్వటానికి ఇష్టపడరు. ఆ ఇచ్చే కొద్దిమందిని కూడా సైట్ పనిచేయక పోవడం వల్ల అర్హత పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దీనిలో అన్నదాత సుఖీభవకు అర్హత పొందే రైతులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు మాత్రమేఉన్నారని వారికి న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం,జిల్లాస్థాయి అధికారులు స్పందించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంగాలమ్మ అమ్మవారి చండీ యాగం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్బిచర్ల గ్రామంలో కొలువైన గంగాలమ్మ అమ్మవారికి బుదవారం చండీయాగం నిర్వహించారు. తోట వీరవెంటక సత్యనారాయణ, అన్నపూర్ణ, తోట రామచంద్ర రావు, అమ్మాజీ, తోట వీరస్వామి, పద్మలత, జక్కం పూడి సత్యనారాయణ, విజయలక్ష్మి, తోట హరినాద్, కాంత్రిమ హాలక్ష్మి, తోట శ్రీనివాస్, లక్ష్మి, తోట నాగేశ్వరరావు, శ్రీదేవిలులు పీటల మీద కూర్చోని అమ్మవారికి చండీయాగం నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మ వార్ని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమారాదన నిర్వహించారు.

# ఎమ్మెల్యే ఎంపీ చొరవతో పంట కాలువకు కొత్త తూములు



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్,** మండవల్లి మండలం కొర్లపాడు టర్నింగ్ నుండి గన్నవరం వెళ్లే బాపిరాజు పంట కాలువ తూములు విషయంలో శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చొరవతో డి ఈ సత్యనారాయణ ఆదేశాల మేరకు కొత్త తూములు ఏర్పాటు పనులు ప్రారంభించారు. గతంలో ముదినేపల్లి ఓ సభ సందర్భంలో నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు డిసి చైర్మన్ నారగాని నాగేశ్వరరావు, గన్నవరం నీటి సంఘం అధ్యక్షులు కూనపరెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గన్నవరం గ్రామస్తులు కలిసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే క్రింద నుండి సుమారు 40 సంవత్సరాలు క్రిందట వేసిన తూములు శిథిలావస్థలో చేరడం వలన కొత్త త్రుములు వేయుటకు నేషనల్ హైవే పనులు జరుగుతున్న దృష్ట్యా అర్జీ విన్నపం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ సానుకూలంగా స్పందించి తక్షణమే నేషనల్ హైవే డిఈ సత్యనారాయణకి ఫోన్ చేసి పరిస్థితి వివరించి త్వరితగతిన కొత్త తూములు వేయుటకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం పంట కాలువ పనులు ప్రారంభించారు.స్థానిక గన్నవరం నీటి సంఘం అధ్యక్షులు,మండవల్లి మండల క్లస్టర్ 2 ఇన్చార్జ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు ,గన్నవరం గ్రామస్తులు, ఆక్వా రైతులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి నుంచి టీడీపీలో చేరిన తిరుమలాపురం కార్యకర్తలు



**విజయవాడ /జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అందరూ పార్టీలో క్రమశిక్షణతో ఉండాలని పార్టీని బలోపేతం చేసేందుకు అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలంలోని తిరుమలాపురంలో వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి 13 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి శాసనసభ్యులు రోషన్ కుమార్ సమక్షంలో చేరారు. తిరుమలాపురం గ్రామ పార్టీ సెక్రటరీ వెలగల వీర వెంకట సత్య నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమక్షంలో వీరంతా టిడిపిలో చేరారు.ఎమ్మెల్యే రోషన్ కుమార్ వారికి టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదర పూర్వకంగా ఆహ్వానించారు.టిడిపిలో చేరిన వైసిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామని తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో దసరా మహోత్సవములు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్:**జంగారెడ్డి గూడెంలోని శ్రీ గంగానమ్మ,శీనూకా లమ్మ, శ్రీ ముత్యాలమ్మ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయాల్లో బుధవారం దసరా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గంగానమ్మ అమ్మవారి ఆలయంలో గ్రామ దేవత గంగానమ్మ అమ్మవారు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు జరిగిన ప్రధాన పూజా కార్యక్రమాల్లో హోల్‌సేల్ కూరగాయల వ్యాపారి పి వి ఎస్ దంపతులు, కొంకిమళ్ళ శేఖర్ గుప్తా దంపతులు పాల్గొన్నారు. గ్రామోత్సవం కమిటీ చైర్మన్ కలగర వీర్రాజు ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారు శ్రీఅన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), చైర్మన్ రొంగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అమ్మవారికి బియ్యాభిషేకం జరిగింది. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. గుర్వాయిగూడెంలోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో కూడా పూజా కార్యక్రమాలు జరిగాయి.

## జాబ్ మేళాలో 47 మంది ఎంపిక



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఏపీ స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శ్రీ రామచంద్ర జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన జాబ్ మేళాలో 132 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో వివిధ కంపెనీల ద్వారా 47 మంది సెలెక్ట్ అయ్యారని, శ్రీ రామచంద్ర గ్రూప్ సంస్థల చైర్మన్ బీవీ కృష్ణారావు తెలిపారు. ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ డిపిఒ ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, శ్రీ రామచంద్ర విద్యాసంస్థల ఏ ఓ రమేష్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సూర్య కుమారి, ఇంటర్ ప్రిన్సిపాల్ బోస్, హై స్కూల్ అండ్ ప్రైమరీ స్కూల్స్ ఇన్చార్జిలు బిందు, రాధిక, విద్యాసంస్థల ఏ ఓ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# 30 వరకు భైరవపట్నం రైల్వే గేట్ మూసివేత






**కైకలూరు,మేజర్ న్యూస్,** రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా కైకలూరు –గుడివాడ జాతీయ రహదారి (165) చావలిపాడు –భైరవపట్నం రైల్వే గేట్ ఈనెల 24 నుండి 30 సాయంత్రం వరకు మూసి వేస్తున్నట్లు సెక్షన్ ఇంజనీర్ అబ్దుల్ రహమాన్ తెలిపారు. రోడ్డు పనులతో పాటు 79వ నెంబర్ వద్ద రైల్వే ట్రాక్ మరమ్మత్తులు నిర్వహించాల్సి ఉన్నందున గేటును పూర్తిగా మూసివేశారు. కైకలూరు ఏలూరు రోడ్డు వద్ద బార్ గేట్లు ఏర్పాటు చేసిట్రాఫిక్ మళ్లిస్తున్నారు.ప్రజలు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కైకలూరు వచ్చే వాహనదారులు ముదినేపల్లి, సింగరాయపాలెం, కోరుకొల్లు, మార్గం ద్వారా కైకలూరు చేరుకోవాలని అలాగే గుడివాడ వెళ్లే వాహనదారులు కైకలూరు మార్కెట్ యార్డ్ వద్ద నుండి కోరుకొల్లు, సింగరాయపాలెం మార్గం ద్వారా గుడివాడ వెళ్లాలని తెలిపారు. ఏలూరు నుండి గుడివాడ వెళ్లే వాహనదారులు దెయ్యం పాడు, మండవల్లి మార్గం ద్వారా వెళ్లాలని వాహనదారులు సహకరించాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

## వైరల్ జ్వరాల నివారణకు ఉచిత హోమియో వైద్య శిబిరం





**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు శ్యామల హోమియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐ.టి.ఐ.) లో వైరల్ జ్వరాల నివారణకు ఉచిత హోమియో వైద్య శిబిరం జరిగింది.ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ అబ్బూరి అరుణ సహకారంతో వైద్య నిపుణులు డాక్టర్ బండారు సుదీప్తి నేతృత్వంలో వర్షాకాలం నేపథ్యంలో వాతావరణం మార్పులు కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండటానికి ముందస్తుగా 250మంది విద్యార్థులకు,సిబ్బందికి మూడు రోజులకు సరిపడా హోమియో మందులను అందించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి. భూషణం అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల, శుభ్రత పట్ల శ్రద్ధ వహించాలన్నారు. లయన్స్ జిల్లా నాయుకులు,రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్.వెంకటేశ్వరరావు,ఏ.ఎస్.ఐ. బండారు సుగుణారావు మాట్లాడుతూ విద్యార్డులు తమ అర్హతలు,నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటూ అతి తక్కువ కాలంలో ఉపాధి అవకాశాలను అందుకోవాలన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష : రూ.4 లక్షల జరిమానా

**ఏలూరు,మేజర్ న్యూస్** : చెక్ బౌన్స్ కేసులో షద్రక్ అనే వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు 4 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు.

ఏలూరు ఆర్ అండ్ బి ఆఫీసులో వాచ్‌మెన్‌గా పనిచేసిన షద్రక్ ఏలూరుకు చెందిన విద్యాసాగర్ అనే వ్యక్తి వద్ద 2022లో రూ.5లక్షల అప్పు తీసుకున్నాడు. 2023లో చెక్కు ఇచ్చాడు.దీంతో విద్యాసాగర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు.చెక్ బౌన్స్ కావడంతో జైలు శిక్ష విధించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానసిక ఆరోగ్యం పై అవగాహన




**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మిషన్ చేపట్టిన జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరి బాబు అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి బహుముఖంగా వ్యవహరించవలసిన సందర్భంలో మానసిక వత్తిడి అనివార్యమైందని,ఈ ఒత్తిడి రుగ్మతగా మారకముందే మేలుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. క్లినికల్ సైకాలజిస్ట్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడానికి విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేశారు. అనంతరం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హన్నా కోమలి మాట్లాడుతూ మానసిక రుగ్మతలకు కారణాలను వివరిస్తూ,అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను,చర్యలను వివరించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయకుమార్ సమన్వయం చేయగా సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వర రావు,వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం రాంబాబు,కే రమేష్,ఎస్ పరమేశ, డాక్టర్ పిఆర్ కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు కాశి అన్నపూర్ణాదేవిగా వాసవి మాత



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత కాశి అన్నపూర్ణ అమ్మవారిగా విశేషాలంకారం ,ఉత్సవ మూర్తిగా సంధ్యాదేవి గా భక్తులకు దర్శనమిచ్చారు.

ఈరోజు విశేషంగా కాలభైరవ స్వామికి పంచామృతాలు, పండ్లరసాలు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహిళా మండలిచే లలిత పారాయణం,కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం మూలమంత్ర హోమములు అష్ట ద్రవ్యములతో హోమములు కమల రుద్ర మన్యు కార్యక్రమాలు నిర్వహించారు. జ్యేష్ట, మూల, పూర్వాషాడ నక్షత్రములకు నక్షత్ర జప, అష్టోత్తర శతకమల హోమములు సర్వతో భద్ర మండలార్చిన 60 మంది దేవతలను ఆవాహనం చేసి విశేష పూజలు నిర్వహించి, నీరాజనం మంత్రపుష్పం సమర్పించారు. గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ ,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## కండిగులమ్మ ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా మండలంలోని గుండుగోలను కుంట గ్రామ శివారులో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం మై విరా జల్లుతున్న కండిగులమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారి ఆలయ ముఖ భాగములో ఏర్పాటు చేసిన అగ్నిగుండం ప్రవేశానికి పలు గ్రామాల నుండి అమ్మవారి మాలలు ధరించిన దీక్షాదారులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు.ఆలయ ధర్మకర్త చిలుకూరు ధర్మారావు మాట్లాడుతూ అగ్నిగుండం ప్రవేశం చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో కండిగలమ్మను మనసారా కోరిన కోర్కెలు కోరుకుంటే నెరవేరుతాయని అన్నారు.

## ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్**బీ ప్రతిభ గల విద్యార్థుల ను ప్రోత్సహించాలనే మంచి ఆశయంతో ది. సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ ప్రతీ సంవత్సరం ప్రతిభా పురస్కారం అందచేస్తుందని స్థానిక బ్రాంచ్ మేనేజర్ పి. వినోద్ వర్మ తెలిపారు. బుధవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 10 తరగతి,ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన 7గురు విద్యార్థులకు , ఒక్కొక్కరికి రూ10వేల నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమా ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఈ సంస్థచేస్తున్న ప్రతిభా పురస్కారాల పంపిణీ ని కొనియాడారు. ఏ.పి.ట్రాన్స్కో విశ్రాంత అధికారి, పి. వి. సుబ్బరాజు అవార్డ్ పొందిన విద్యార్థులను అభినందించారు. సంస్థ మాజీ రీజినల్ మేనేజర్ ఎమ్. నాగేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు యండపల్లి శ్రీనివాస్ రెడ్డి, పూడి వి వి. సత్యనారాయణ, పల్నాటి బాబురావు సిబ్బంది ఎమ్ఎస్ ఆర్ కె అయ్యప్ప, శివశ్రీ,దేవి, శ్రీనివాస్, పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా నాయకులు



**పెంటపాడు, మేజర్ న్యూస్** పెంటపాడు మండలం ఉమామహేశ్వరం గ్రామానికి చెందిన వైసిపి అభిమాని, సీనియర్ కార్యకర్త అయిన కొల్లి వరప్రసాద్ ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబం చాలా ఆర్థిక సమస్యలతో సతమవుతున్న విషయం తెలుసుకున్న పెంటపాడు ఎంపీటీసీ సభ్యుడు రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ రెడ్డి సూరిబాబు స్పందించి వైసీపీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరు ప్రసాద్ రెడ్డి,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జామిక్రిష్ణ,బర్ల జయ రాంబాబు,ఉండ్రాజ వరపు రాజుల సహకారంతో 10వేలు రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ కొల్లి దానియేలు, వైసిపి కార్యకర్తలు కొల్లి ప్రసాద్,అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 26న కెవిఎస్ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్:** హిందూ యువజన సంఘం వైఎంహెచ్ఏ , కెవిఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కళా రత్న కెవి సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26వ తేదీన వై ఎమ్ హెచ్ ఏ హాలులో కెవిఎస్ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం జరుగుతుందని హిందూ యువజన సంఘం వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి,కెవిఎస్ ట్రస్ట్ చైర్మన్ కళారత్న కెవి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు ఎం వివిఎస్ నాగేశ్వర రావు,కేకే గుప్తా,కోశాధికారి కానాల బాల వెంకట రమేష్,కార్యనిర్వాహక కమిటీ ఇరదల ముద్దుకృష్ణ, ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు, ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వర రావు (ఎల్వీఆర్),సహాయ కార్యదర్శి బొప్పన వెంకట రాజా, సభ్యులు బంకా ప్రసాద్, దువ్వి హేమ సుందర్ తెలిపారు. సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు కూచిపూడి నృత్య కళాబృందాలచే నృత్య కార్యక్రమాల ప్రదర్శన జరుగునని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు సాయంత్రం జరిగే అవార్డు ప్రధానోత్సవ సభకు అతిథులుగా పలువురు ప్రజాప్రతినిధులు విచ్చేస్తారని పేర్కొన్నారు.సభ ప్రారంభకులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),పార్లమెంటు సభ్యులు.పుట్టా మహేష్ కుమార్ యాదవ్,ముఖ్య అతిధులుగా ఉపసభాపతి,రాష్ట్ర శాసనసభ కె.రఘురామ కృష్ణం రాజు కొండపల్లి శ్రీనివాస్,ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న ,మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి విశిష్ట అతిధులుగా కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం పార్లమెంటు సభ్యులుమండలి బుద్ధప్రసాద్,అవనిగడ్డ శాసనసభ్యులు.గౌరవ అతిధులుగా నగర మేయర్. షేక్ నూర్జహాన్ పెదబాబు పాలవలస యశస్విని చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.కె.కార్పొరేషన్ రెడ్డి అప్పలనాయుడు చైర్మన్, ఎపిఎస్ ఆర్ టిసి విజయవాడ జోన్. గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి), బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విచ్చేస్తారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ దేవిగా కనకదుర్గమ్మ అమ్మవారు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేట 12 పంపుల సెంటర్ కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారిని రీనా మాధురి వారి సంయుక్త ఆధ్వర్యంలో దసరా మహోత్సవంలో భాగంగా 3వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో దర్శనం ఇచ్చారు. దేవస్థానం ఈవో రుణ మాధురి మాట్లాడుతూ అమ్మవారిని ఈ అవతారంలో దర్శించి పూజించటం వలన అన్న, వస్త్రములకు లోటు ఉండదని అన్నారు.ఆలయ మహిళా కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడిలో భజనలు,సంకీర్తనలు,అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. అమ్మవారికి,ఆలయానికి వివిధ రకముల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు తునికి పాటి సాయి శర్మ భక్తులచే అష్టోత్తర శతనామ పూజలు,కుంకుమ పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## పిజీహెచ్ఎంలుగా నలుగురికి పదోన్నతులు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ అన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు పిజీహెచ్ఎంలుగా పదోన్నతులు కల్పిస్తూ నియామక పత్రాలు మండలంలోని కోటరామచంద్రపురం ఐటీడీఏ వద్ద పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు బుధవారం అందజేశారు.జిటిడబ్ల్యూఏ ఎస్ పాఠశాలలుగా బోడిగూడెం, మర్రిగూడెం, తెల్లవారి గూడెం, కోయ రాజమండ్రి పాఠశాలలకు ప్రమోషన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇన్‌ఛార్జ్ డి డి శ్రీవిద్య, సూపర్డెంట్ సృజన సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలి



**పరిహారం పెంచాలి - 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి**

**విజయవాడ / ఏలూరు,మేజర్ న్యూస్:** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, పరిహారం పెంచాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని కోరుతూ బుధవారం భూ నిర్వాసిత రైతుల చలో విజయవాడ మహా ధర్నా,ర్యాలీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు పాల్గొని తమ సమస్యలపై పెద్ద ఎత్తున నినదించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వందనపు సాయిబాబా మాట్లాడారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని, అయితే రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డు గా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు.సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం బలవంతంగా భూములు లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## వైసిపి విద్యార్థి విభాగం నేత రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపిన దళిత నేతలు



**భీమవరం /నరసాపురం, మేజర్ న్యూస్:** వైయస్సార్ పార్టీ విద్యార్థులు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రాష్ట్ర దళిత ఐక్యవేదిక కన్వీనర్ గంటా సుందర్ కుమార్ కుమారుడు రాహుల్ రీఛర్డ్స్‌కు నరసాపురం చెందిన దళిత సంఘ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం భీమవరంలోని బేతనిపేటలోలోని రాహుల్ రీఛర్డ్ గృహం వద్దకు వెళ్ళి సాలువతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ మాలల ఐక్య వేదిక అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్ (మధు)వైసీపీ సినియర్ నాయకలు కొల్లా బత్తుల రాంపండు,మల్లవరం లంక గ్రామ వైసీపీ అధ్యక్షులు మైలె వీర సింహ,తోట నాగేశ్వరావు,తోట చిట్టి బాబు, మైలే శ్యామ్, మైలే హిరమ్స్,విపర్తి జాన్,తోట వెంకట్ సెలు, తోట నాగూర్,తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## పారిశుధ్యం,సెక్యూరిటీకి సిబ్బంది జీతాలు చెల్లించాలి : ఏఐటీయూసీ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం ధర్నా చేశారు. శానిటేషన్ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. 50 నెలలుగా పిఎఫ్ జమ కావడం లేదన్నారు. ఈ సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, డి సి హెచ్ ఎస్, జిల్లా కలెక్టర్, ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కు వినతి పత్రాలు అందజేసినా పరిష్కారం లభించలేదన్నారు. సెక్యూరిటీ సిబ్బందికి రూ18,600 జీతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ రూ11,100 ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షులు ఓసూరి వీర్రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే లక్ష్మీనారాయణ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్యూరిటీ, సిబ్బంది నాగేంద్ర రమణమ్మ, సురేష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో ప్రస్థాన సాధన



**నూజివీడు,మేజర్ న్యూస్ :** దేవి నవరాత్రులు పురస్కరిం చుకుని ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గురుదేవుల దివ్య ఆశీస్సులతో ప్రస్థాన సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంఘం కాంప్లెక్సో ఏర్పాటుచేసిన గురు పీఠంలో యోగా ప్రాణాయామం ధ్యాన విధానంపై శిక్షణ కార్యక్రమం జరిపారు. ఆన్లైన్ విధానంలో మూడు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసిందని తెలిపారు. ప్రతి ఒక్కరిలో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గురుదేవులు అందించిన ప్రస్థాన సాధనను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ పబ్లిసిటీ ఎగ్జిక్యూటివ్ టీవీఎస్ ప్రసాద్, స్ఫూర్తి కుటుంబం ప్రతినిధులు కేవీ రమేష్ కృష్ణ, కుక్కలకు అనిల్, ఇరుకుల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన పాత బస్టాండ్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి వర్మ





భీమవరం,మేజర్ న్యూస్ : భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో రూ. 55 లక్షలతో నిర్మించిన నూతన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను బుధవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సందర్శించారు. ప్లాట్‌ఫామ్‌లు, రిజర్వేషన్ కౌంటర్ ను, కార్గో కౌంటర్లను పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారంతో భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో నూతన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను నిర్మించడం అభినందనీయమని అన్నారు.ఇలాంటి చక్కటి, సౌకర్యవంతమైన కాంప్లెక్స్ నిర్మించి సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలకు తోడ్పాటు అందించిన చేకూరి రామబద్రిరాజు దంపతుల దాతృత్వం నిజంగా ప్రశంసనీయం అన్నారు. ప్రయాణికులు కూడా నూతన బస్టాండ్ లోని సౌకర్యాలపై మంత్రి శ్రీనివాస వర్మ ఎదుట సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయిన ంపూడి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ,బిజెపి నాయకులు కాయిత సురేంద్ర, షేక్ మొహిద్దిన్, అడబాలశివ, వబిలిశెట్టి ప్రసాద్, భూపతిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కొత్తపల్లి

**పాలకొల్లు /నరసాపురం, మేజర్‌న్యూస్ :** భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పాలకొల్లులోని బైపాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ దగ్గర ముఖ్యమంత్రిని కలిసి సాలువా కప్పారు. అనంతరం గులాబీ పువ్వు ను చంద్రబాబు కొత్తపల్లి అందజేశారు.

## నేడు డిఎస్‌సి కి ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు

**- విజయవాడలో జరిగే కార్యక్రమానికి జడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీకి ఆహ్వానం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిఎస్‌సి -2025 లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమం అమరావతి సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో ఈ నెల 25 గురువారం ఏర్పాటు చేసారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌కి ప్రత్యేక ఆహ్వానాన్ని జిల్లా విద్యాశాఖాదికారి అందించారు. ఈ నియామక పత్రాలను నూతన ఉపాధ్యాయులకు విశిష్ట అతిథులతో పాటు అందచేసే కార్యక్రములో పాల్గొనడానికి ఆహ్వానం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. జిల్లా వారీగా ఎంపికైన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:గోపాలపురం - 95 మంది కొవ్వూరు - 85 మంది నిడదవోలు - 49 మంది చింతలపూడి - 150 మంది దెందులూరు - 55 మంది ఏలూరు - 78 మంది పోలవరం - 115 మంది ఉంగుటూరు - 50 మంది ఆచంట - 57 మంది భీమవరం - 51 మంది నరసాపురం - 72 మంది పాలకొల్లు - 67 మంది తాడేపల్లిగూడెం - 64 మంది తణుకు - 37 మంది ఉండి - 42 మంది ఇతర జిల్లాలకు - 79 మంది మొత్తం 1146 మంది నూతన ఉపాధ్యాయులు ఈ నియామక పత్రాల కార్యక్రమం ద్వారా నియామకాలకు ఇవ్వబడుతుంది.

# సీఎం చంద్రబాబు పాలకొల్లు పర్యటన దృశ్యాలు



























